# అధ్యాయము 27

# గుడారము కొరకు సూచనలు

## (భాగము 3)

27వ అధ్యాయములో, దేవుడు గుడారము యొక్క ఆవరణము గూర్చిన ఆదేశాలు ఇచ్చాడు - గుడారము చుట్టూ ఉన్న స్థలము. మొదటిగా ఆవరణములో ఉంచబడే ఇత్తడి బలిపీఠమును మోషే ఎలా తయారు చెయ్యాలో వివరించాడు (27:1-8). తరువాత ఆవరణము చుట్టూ ఉండే తెర కంచెను తయారు చేసేందుకు సూచనలు ఇచ్చాడు (27:9-19). ప్రత్యక్ష గుడారము నందు దిపము వెలిగించుటకు ఉపయోగించే నూనెకు సంబంధించిన క్లుప్త వివరణతో ఈ అధ్యాయం ముగుస్తుంది (27:20, 21).

25 మరియు 26 అధ్యాయాలలో మందిరమును గూర్చిన పట్టిక యొక్క వివరణలో ధూపద్రవ్యపు బలిపీఠము చేర్చబడనట్లుగానే, 27వ అధ్యాయము ఒక ఆసక్తికరమైన ఉపేక్షను కలిగియుంది: నీటి తొట్టెను గూర్చిన వివరణ. ఆవరణములో నీటి తొట్టె ఉన్నప్పటికీ, 30:17-21 వరకు దాని నిర్మాణమును గూర్చిన ఆదేశాలు కనబడవు.

### ఇత్తడి బలిపీఠము (27:1-8)

**1మరియు అయిదు మూరల పొడుగు అయిదు మూరల వెడెల్పుగల బలిపీఠమును
తుమ్మ కఱ్ఱతో నీవు చేయవలెను. ఆ బలిపీఠము చచ్చౌకముగా నుండవలెను; దాని
యెత్తు మూడు మూరలు. 2దాని నాలుగు మూలలను దానికి కొమ్ములను చేయవలెను;
దాని కొమ్ములు దానితో ఏకాండముగా ఉండవలెను; దానికి ఇత్తడి రేకు పొదిగింపవలెను.
3దాని బూడిదె ఎత్తుటకు కుండలను గరిటెలను గిన్నెలను ముండ్లను అగ్ని పాత్రలను
చేయవలెను. 4-5మరియు వలవంటి ఇత్తడి జల్లెడ దానికి చేయవలెను. ఆ వలమీద దాని
నాలుగు మూలలను నాలుగు ఇత్తడి ఉంగరములను చేసి ఆ వల బలిపీఠము నడిమి
వరకు చేరునట్లు దిగువను బలిపీఠము గట్టు క్రింద దాని నుంచవలెను. 6మరియు
బలిపీఠముకొరకు మోతకఱ్ఱలను చేయవలెను. ఆ మోతకఱ్ఱలను తుమ్మకఱ్ఱతో చేసి
వాటికి ఇత్తడి రేకు పొదిగింపవలెను. 7ఆ మోతకఱ్ఱలను ఆ ఉంగరములలో చొనపవలెను.
బలిపీఠమును మోయుటకు ఆ మోతకఱ్ఱలు దాని రెండుప్రక్కల నుండవలెను. 8పలకలతో
గుల్లగా దాని చేయవలెను; కొండమీద నీకు చూపబడిన పోలికగానే వారు దాని
చేయవలెను.**

**వచనము 1.** దహన బలులను అర్పించుటకు **బలిపీఠము** కట్టుటకు మోషే పొందుకున్న నిర్దేశాలను నిర్గమకాండము 27:1-8 కలిగియుంది. ఇక్కడ కట్టడము "బలిపీఠం" అని మాత్రమే పిలువబడింది కానీ తరువాత కథలో "దహన బలులు అర్పించు బలిపీఠం" గా సూచింపబడింది (30:28; 31:9; 38:1; లేవీయ. 4:7, 10, 18 చూడుడి). ఈ బలిపీఠం **తుమ్మ కర్రతో** చేయబడి "ఇత్తడి" తో పొదిగించబడిన (27:2) ఒక లోతైన పెట్టె (27:8). ఇది **ఐదు మూరల పొడవు . . . చదరపు** మరియు **మూడు మూరల** ఎత్తును కలిగియుంది. 20:24-26లో వివరించబడినది మరియు ఈ బలిపీఠం మధ్యనున్న సంబంధము అనిశ్చితగానున్నది. ఈ రెండు భాగములను అనుబంధములుగా చూడవచ్చు. 27వ అధ్యాయములో వివరించబడిన బలిపీఠం అల్లికను అందించింది, ఆ అల్లిక లోపల ఏమి ఉండాలి అనేది 20వ అధ్యాయములోని వివరణ అందించియుండవచ్చు: భూమి మరియు/లేదా రాళ్లు.[1] ఇంకొక సాధ్యకత ఏమనగా రెండు వ్యత్యాస బలిపీఠములు వివరించబడినవి; బహుశా అవి వేర్వేరు విధులను కలిగియుండేవి లేదా వేర్వేరు సమయాలలో ఉపయోగపడేవి. 20వ అధ్యాయములో వివరించబడిన బలిపీఠం దహన బలుల బలిపీఠం కట్టబడేవరకు ఉపయోగించేవారు లేదా అరణ్యములో ఇశ్రాయేలీయుల యొక్క సమయములో ఉపయోగించేవారు. తరువాత, గుడారము (లేదా మందిరము) యొక్క ఆవరణములో ఉన్న బలిపీఠం మీద మాత్రమే జంతువులను బలి అర్పించేవారు. ఏ వ్యాఖ్యానము పూర్తిగా సంతృప్తిగా లేదు.

**వచనము 2.** బలిపీఠం యొక్క **నాలుగు మూలలు ఇత్తడితో** పొదిగింపబడిన **కొమ్ములు** కలవు. ఇవి కొమ్ములు అని పిలువబడేవి, ఎందుకనగా పశువుల మీద కొమ్ములు వలె అవి కనబడియుండవచ్చు. దానితో **ఒక ముక్కను ఉంచి**, కొమ్ములు బలిపీఠమునకు జతచేయబడినవి. బలిపీఠం మీద బలి అర్పణలు వాటి స్థానములో కట్టుటకు వాటిని ఉపయోగించియుండవచ్చు (కీర్తనలు 118:27).[2] బలులు అర్పించినప్పుడు, కొమ్ముల మీద రక్తమును చల్లేవారు (నిర్గమ. 29:12; లేవీయ. 4:7). ఈ కొమ్ములు "శక్తిని, సహాయమును, పవిత్ర స్థలముకు సంకేతముగా ఉండియుండవచ్చు (cf. 1 సమూ. 2:1, 10; 2 సమూ. 22:3; 1 రాజులు 1:50; 2:28; కీర్తనలు 89:17; 112:9)."[3] అంతేకాక, బలిపీఠము యొక్క కొమ్ములను పట్టుకొను వారికి ఆశ్రయం దొరికినట్లు ఇశ్రాయేలులో ఒక ఆచారము ఏర్పడినది (1 రాజులు 1:49-53; 2:28-34 చూడుడి). మేగిద్దో, గెజెరు, మరియు బేయేర్షేబా అను స్థలములలో ఇశ్రాయేలులో పురావస్తు శాస్త్రజ్ఞులు నాలుగు కొమ్ములతో ఉన్న బలిపీఠమును కనుగొన్నారు.[4]

**వచనము 3.** బలిపీఠముతో ఉపయోగించుటకు **ఉపకరణములు** చేయుటకు కూడా మోషే ఆదేశాలను ఇచ్చాడు - **కుండలు, గరిటెలు, గిన్నెలు, ముండ్లు**, మరియు **అగ్ని పాత్రలు**. ఇవన్నీ **ఇత్తడితో** చేయవలెను. John I. Durham వ్రాసెను,

> బలిపీఠము యొక్క ఉపకరణాలు . . . ఆ ఉద్దేశము కొరకు ప్రత్యేక గరిటెలుతో పాటు కుండలు లేదా గిన్నెలు బూడిదను ఎత్తుటకు, గిన్నెలు చొరవగల ద్రవాల కొరకు, కాలుతున్న మాంసాన్ని మరియు క్రొవ్వును త్రిప్పుట కొరకు ముళ్లును, మరియు

అగ్ని యొక్క బొగ్గులను పట్టుకొని మార్చుటకు ప్రత్యేకమైన పాత్రలు.[5]

**వచనములు 4, 5.** ఒక **గట్టు**, **నడిమవరకు**, ఉంచబడాలని హెచ్చరికలు తెలుపుచున్నాయి, మరియు **ఇత్తడిని వలపై** ఉంచుటకు అది ఉపయోగపడేది. అది పెట్టే యొక్క వెలుపల ఉన్నట్లైతే, యాజకులు బలులు అర్పించునప్పుడు నిలువబడుటకు అది స్థలమును అందించియుండేది.

బలులు దానిపైన ఉంచులాగున, ఆ వల క్రింద మంట నిర్మించబడిందో లేదో అనునది, లేదా వల పైభాగమున మంట కొరకు కలప మరియు అర్పణలు పెట్టునో లేదో అనునది అస్పష్టముగానున్నది. ఏ సందర్భములోనైనా, మంట అంటుకోకుండా ఆ చెక్క నిర్మాణ క్రమము లోహపు పైకప్పును కాపాడేది. ఇత్తడితో పొదిగించబడిన చెక్కను మంటల నుండి కాపాడుటకు, దానిమీద బలులు అర్పించుటకు ముందు బలిపీఠం సగభాగము లేదా మొత్తము దుమ్ముతో నింపబడియుండవచ్చు.

**వచనములు 6-8. బలిపీఠం** పెద్దదిగా, బరువుగా మరియు గజిబిజిగా ఉండియుండవచ్చు. అయినప్పటికీ, అది ఒక స్థలము నుండి ఇంకొక స్థలముకు తీసుకువెళ్లుటకు ఉద్దేశించబడినది. రవాణా సులభమగులాగున, **ఉంగరములో మోతకఱ్ఱలు** చొనపబడినవి (27:4-7).

బలిపీఠమును ఎలా ఉపయోగించాలో అనుదాని గూర్చి 27వ అధ్యాయము తెలుపదు; దానిపై అర్పించబడిన బలులతో పాఠకులకు ఉన్న పరిచయాన్ని బట్టి అది ఊహించబడింది. లేవియకాండములో ఆ బలులను గూర్చిన అదనపు ఆదేశములు ఇవ్వబడినవి. బలిపీఠంపై అర్పించు బలులకు వ్యత్యాస ఉద్దేశాలు ఉండేవి, కానీ పాపము కొరకు ప్రాయశ్చిత్తము చేయడమే దాని యొక్క ప్రధాన పని (లేవీయ. 4:18-20). బలిపీఠం పై జంతువు యొక్క అర్పణ అర్పించుటకు ముందు "బలిపీఠం యొక్క కొమ్ములకు కొంచెం రక్తమును పూసేవారు" మరియు మిగిలినది బలిపీఠం యొక్క పునాదిపై పోసేవారు. ప్రాయశ్చిత్తము యొక్క వార్షిక దినమున, బలి అర్పించబడిన జంతువు యొక్క కొంచెం రక్తమును యాజకుడు ప్రజల కొరకు ప్రాయశ్చిత్తము చేయుటకు అతి పరిశుద్ధ స్థలమునకు దానిని తీసుకువెళ్లేవాడు (లేవీయ. 16). ఇశ్రాయేలు కోరిన మరియు పొందుకొనిన క్షమాపణ యొక్క ప్రక్రియలో దహన బలులు అర్పించు బలిపీఠం ఒక ముఖ్యమైన భాగము.

ఈ తరువాతి దినములలో, బలి అర్పణ యొక్క రక్తమును అతి పరిశుద్ధ స్థలములోకి తీసుకువెళ్లుటకు, క్రీస్తే మన బలిపశువు మరియు మన ప్రధాన యాజకుడని, క్రొత్త నిబంధన బోధిస్తుంది (హెబ్రీ. 8:1; 9:11-15). తన రక్తము ద్వారా ఈ కాలపు ప్రజలు రక్షింపబడినారు (ఎఫేసి. 1:7). అదనముగా, "సజీవ . . . యాగముగా" దేవునికి తమ్మును తాము అర్పించుకోవలెను అని క్రైస్తవులు పిలువబడినప్పుడు బలిపీఠం యొక్క పరిభాష ఉపయోగించబడింది (రోమా. 12:1, 2).

## ఆవరణము (27:9-19)

**9మరియు నీవు మందిరమునకు ఆవరణము ఏర్పరచవలెను. కుడివైపున, అనగా**

**దక్షిణదిక్కున ఆవరణముగా నూరు మూరల పొడుగుగలదై పేనిన సన్న నార యవనికలు ఒకప్రక్కకు ఉండవలెను. [10]దాని యిరువది స్తంభములును వాటి యిరువది దిమ్మలును ఇత్తడివి; ఆ స్తంభముల వంకులును వాటి పెండెబద్దలును వెండివి. [11]అట్లే పొడుగులో ఉత్తర దిక్కున నూరు మూరల పొడుగుగల యవనికలుండవలెను. దాని యిరువది స్తంభములును వాటి యిరువది దిమ్మలును ఇత్తడివి. ఆ స్తంభముల వంకులును వాటి పెండెబద్దలును వెండివి. [12]పడమటి దిక్కున ఆవరణపు వెడల్పుకొరకు ఏబది మూరల యవనికలుండవలెను; వాటి స్తంభములు పది వాటి దిమ్మలు పది. [13]తూర్పువైపున, అనగా ఉదయదిక్కున ఆవరణపు వెడల్పు ఏబది మూరలు. [14]ఒక ప్రక్కను పదునైదు మూరల యవనికలుండవలెను; వాటి స్తంభములు మూడు వాటి దిమ్మలు మూడు. [15]రెండవ ప్రక్కను పదునైదు మూరల యవనికలుండవలెను వాటి వాటి స్తంభములు మూడు వాటి దిమ్మలు మూడు. [16]ఆవరణపు ద్వారమునకు నీల ధూమ్ర రక్త వర్ణములుగల యిరువది మూరల తెర యుండ వలెను అవి పేనిన సన్న నారతోచిత్రకారుని పనిగా ఉండవలెను; వాటి స్తంభములు నాలుగు వాటి దిమ్మలు నాలుగు. [17]ఆవరణముచుట్టున్న స్తంభములన్నియు వెండి పెండెబద్దలు కలవి; వాటి వంకులు వెండివి వాటి దిమ్మలు ఇత్తడివి. [18]ఆవరణపు పొడుగు నూరు మూరలు; దాని వెడల్పు ఏబది మూరలు దాని యెత్తు అయిదు మూరలు; అవి పేనిన సన్ననారవి వాటి దిమ్మలు ఇత్తడివి. [19]మందిరసంబంధమైన సేవోపకరణములన్నియు మేకులన్నియు ఆవరణపు మేకులన్నియు ఇత్తడివై యుండవలెను.**

**వచనములు 9-13.** తరువాత దేవుడు ఆవరణ నిర్మాణమును గూర్చి ఆదేశాలిచ్చాడు. గుడారము చుట్టూ **నూరు మూరల** ద్వారా **యాభై మూరల** ఆవరణము కలిగి ఉంది. **పేనిన సనన్ని నారతో** చేయబడిన **తెరలు** వరుస స్తంభాలకు జతచేయాలి. ఈ స్తంభాలు ఐదు మూరలు దూరంగా ఉంచాలి. ప్రత్యక్ష గుడారము ఎల్లప్పుడూ అదే దిశలో కేంద్రీకృతమై ఉండాలి - తూర్పు వైపు. తూర్పు వైపున "గోడ" మధ్యలో ఇరవై మూరల వెడల్పు గల ద్వారం ఉండాలి (27:16).

**వచనములు 14, 15. ద్వారము** యొక్క ప్రతీ వైపు ఒక పాక్షికమైన గోడ పదిహేను మూరల పొడవు, **మూడు స్తంభములతో** ఉంటుంది. ఇశ్రాయేలీయులు స్తంభముల కొరకు దిమ్మలను ఏర్పాటు చేయాలి. వాటి దిమ్మలు "ఇత్తడి"తో చేయబడతాయి, కాని స్తంభములకు అతికించబడే "పెండెబద్దలు" మరియు "వంకులు" "వెండి"తో చేయబడతాయి (27:17).

ఆవరణము స్థిరమైన గోడతో ఏర్పాటుచేయబడలేదు. కంచె, గుడారము వలె, సులభముగా మోసుకు పోదగినదిగా చేయబడింది. కదిలించగల స్తంభములపై వ్రేలాడే వస్త్రంతో తయారుచేయబడిన ఒక కంచె త్వరగా ఏర్పాటు చేయబడుతుంది లేదా తిరిగి తీసివేయబడుతుంది.

ఆవరణము యొక్క సూచనల సదుపాయం మొత్తం గుడారం సంక్లిష్టతను చూచుటకు సాధ్యపడుతుంది. Peter Enns దీనిని ఇలా వర్ణించాడు:

మొత్తం నిర్మాణం ఉత్తరంలో మరియు దక్షణాన 150 అడుగులు మరియు తూర్పు

మరియు పశ్చిమాన 75 అడుగులు గా కొలుస్తారు, దీనితో రెండు చతురస్రాలు 75 x 75 ఒక దీర్ఘచతురస్రంగా ఏర్పడింది. ఒక చదరము ఒక ఆవరణమును ఏర్పాటు చేసింది, దానిలో దహన బలిపీఠమును ఉంచారు, సుమారుగా ఒక 7 అడుగుల 6 అంగుళాలు చదరపు నిర్మాణం, మరియు పరిశుద్ధస్థలము ద్వారము యొద్ద కడుగుకొనుటకు ఉపయోగించే గిన్నె. ఇతర చదరము లోపల పరిశుద్ధస్థలము, ఒక దీర్ఘచతురస్ర కొలత 30 x 15గా ఉంది, మొత్తంమీద గుడారము మొత్తము అదే ప్రమాణము కలిగి ఉంది. పక్కనే ఉన్న అతి పరిశుద్ధస్థలము ఖచ్చితముగా 15 చదరపు కొలత కలిగి ఉంది.[6]

**వచనములు 16, 17.** ఆవరణంలోని ముప్పై అడుగుల వెడల్పు గల **ద్వారము** (లేదా **తెర**) ఆవరణం చుట్టూ ఉన్న "గోడ" నుండి భిన్నమైనదిగా ఉండి ఇతర సామాగ్రితో కప్పబడి ఉంది. ఆవరణములోనికి తెర, నిజానికి, పరిశుద్ధస్థలము నుండి అతి పరిశుద్ధస్థలమును వేరు చేయు తెరల వంటి సామాగ్రినే కలిగి ఉంది - **నీల ధ్రూమా రక్త వర్ణము** కలిగి మిగిలిన ఆవరణపు గోడకు ఉపయోగించిన **పేనిన సన్న నారతో** చేయబడినదై ఉండవలెను. అయితే, ద్వారము అదే రకమైన **దిమ్మలు** మరియు **స్తంభాలు** కలిగి ఉంది, మిగిలిన ఆవరణములోని గోడలో ఉంచిన అదే దురాన్ని కలిగి ఉంది. బహుశా, గుడారము "పని కొరకు తెరువబడి"నప్పుడు - ఇశ్రాయేలీయులు బలులు అర్పించుటకు ఉచితముగా లోపలికి ప్రవేశించెదరు - కిటికీ లేదా వేదిక ముందు ఉంచబడిన తెరను వెనుకకు లాగినట్టుగానే, ద్వారము కొరకు ఉపయోగించిన తెరను వెనుకకు లాగవచ్చు. ఇంకొక సాధ్యకత ఏమనగా ప్రతీ మూల నుండి ఆవరణములోకి ప్రవేశించులాగున, మిగిలిన కంచె నుండి తెర వెనుక ఏర్పరచబడినది, కానీ ఆవరణము వెలుపల ఉన్నవారు అంతర్గత ప్రదర్శన చేయుటకు ఇప్పటికి కలిగియున్నాయి. ద్వారం వద్ద ఉన్న మూడు లేదా నాలుగు స్తంభాలు ఎవరినైనా ఆవరణము లోనికి ప్రవేశించకుండా ఉంచలేకపోయేవి.

**వచనములు 18, 19.** కంచె యొక్క **ఎత్తు ఐదు మూరలు** - గణనీయంగా పది మూరల గుడారము కన్నా చిన్నది. అందువలన గుడారము యొక్క పైభాగము కంచె వెలుపల నుండి కనిపించేది, కానీ గేటు తెరచి ఉంచితేనే తప్ప, కంచె వెలుపల నిలబడిన ఒకనికి గుడారము లోనికి చూచుటకు ఇది సాధ్యపడదు.

అది బలిపీఠమును కలిగియున్నది అని సూచించుటకు మాత్రమే తప్ప, లేఖనము ఆవరణము యొక్క ప్రాముఖ్యతను గూర్చి కానీ ఉపయోగము గూర్చి కానీ మాట్లాడదు. స్పష్టముగా, ఆవరణము బలులు అర్పించుటకు స్థలమును అందించింది. అదనముగా, ప్రజలు ప్రత్యేక సందర్భాలలో, ప్రాముఖ్యంగా వారు దేవుని యొద్దకు అర్పణలు తెచ్చినప్పుడు అది ఒక ప్రాంతమును ఇచ్చినది. "పరిశుద్ధత యొక్క బాహ్య హద్దులను గుర్తించి" మరియు సమూహము కొరకు "విస్తారమైన స్థలమును" అందించింది, ఎందుకనగా "కొన్ని ప్రత్యేక ఉద్దేశాలకు మాత్రమే, సాధారణముగా కొన్ని పండుగ సందర్భాలలో మాత్రమే పురుషులు యెహోవా గుడారములోకి ప్రవేశించేవారు" అని R. Alan Cole చెప్పెను.[7] సంఖ్యాకాండము 15:14 ప్రకారము, ఇశ్రాయేలీయులతో ప్రయాణము చేసిన ఒక "పరదేశి" (ఇశ్రాయేలీయుడు కానివాడు) ఇశ్రాయేలీయుల వలె

"అగ్నిచేత అర్పణను అర్పింపవలెను." ఆవరణమును గూర్చి క్రొత్త నిబంధన ప్రత్యేకముగా ఏమియు తెలుపదు.

## దీపము కొరకు నూనె (27:20, 21)

**[20]మరియు దీపము నిత్యము వెలిగించునట్లు ప్రదీపమునకు దంచి తీసిన అచ్చము ఒలీవల నూనె తేవలెనని ఇశ్రాయేలీయుల కాజ్ఞాపించుము. [21]సాక్ష్యపు మందసము ఎదుటనున్న తెరకు వెలుపల ప్రత్యక్షపు గుడారములో అహరోనును అతని కుమారులును సాయంకాలము మొదలుకొని ఉదయము వరకు యెహోవా సన్నిధిని దాని సవరింపవలెను. అది ఇశ్రాయేలీయులకు వారి తరతరములవరకు నిత్యమైన కట్టడ.**

**వచనము 20.** గుడారమునకు **దీపము** వెలుగును అందిస్తుంది, ఇది చాలా మట్టుకు దీపస్తంభము సూచించబడుతుంది. దీపస్తంభము మీద ఏడు "దీపాలు" ఉన్నప్పటికిని ఇక్కడ "దీపము" (נֵר, *ner*) ఏకవచనముగా సూచించబడినది (25:31-40). మరొక అవకాశం ఏమిటంటే ఇది రాత్రివేళలో ప్రకాశించేందుకు దీప స్తంభము నుండి వేరుగా రూపొందించబడిన ప్రత్యేక దీపము.[8]

యాజకులు దీపము **నిత్యము వెలిగి** ఉండేలా చూచుకోనవలెను. కేవలం ఒక రకమైన నూనె - **దంచి తీసిన అచ్చము ఒలీవల నూనె** - దీపములో ఉపయోగించవలెను. ఇది ఉత్తమమైన ఒలీవ నూనె అని వ్యాఖ్యాతల తెలిపారు.

**వచనము 21. సాయంత్రము మొదలుకొని ఉదయము వరకు** అది వెలిగించి ఉంచాలి అని యాజకులు నిర్దేశించబడుట అది రాత్రంతయు అదే విధంగా పగలు అంతయు వెలిగి ఉంటుంది అని నొక్కిచెప్తుంది. మరొక ఉద్దేశము ఏమిటంటే దీపము సాయంత్రం వెలిగించబడుతుంది, రాత్రంతయు వెలిగి ఉంటుంది, మరియు ఉదయమున ఆర్పబడుతుంది; నిర్గమకాండము 30:8 మరియు 1 సమూయేలు 3:3 ఈ అభిప్రాయమునకు మద్దతుగా ఉదహరించవచ్చు.[9] "నిరంతరముగా" (27:20) అను పదము "క్రమం తప్పకుండా" లేదా "రాత్రి పూట" లేదా "ప్రతిరోజు" అని అర్థంచేసుకొంటే ఈ వ్యాఖ్యానం సాధ్యమౌతుంది. ఏదేమైనప్పటికీ, యాజకులు సాయంత్ర కాలములో దీపాలను చక్కబెట్టి, నూనె పోసినట్లు 30:8 సూచిస్తున్నట్లు కనిపిస్తుంది. మిగిలిన సమయం దీపాలు వెలుగుతూ ఉండేవి. దీపముల నుండి వెలుగు పగటివేళ మరియు రాత్రివేళ అవసరమయ్యేది, ఎందుచేతనంటే వెలుపలి వెలుతురు గుడారములోనికి రాకుండా తెరలు అడ్డుకొని ఉండవచ్చు. **అది ఇశ్రాయేలీయులకు వారి తరతరములవరకు నిత్యమైన కట్టడ** అని చెప్పడం ద్వారా నిత్యమూ వెలిగే కాంతి యొక్క ప్రాముఖ్యత సూచించబడింది.

ఆ నూనె ఎలా ఉపయోగించాలో లేఖనము వివరించింది మరియు దీపము వెలిగి ఉండడం యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పింది, కానీ నూనెకు ఏవిధమైన సంకేత అర్థాన్ని ఇవ్వలేదు. క్రైస్తవులు, ఈ దీపమును గూర్చి చదివినప్పుడు, యేసు యొక్క మాటలను గుర్తు తెచ్చుకోవాలి: "మీరు లోకమునకు వెలుగైయున్నారు . . . మనుష్యులు మీ సత్క్రియలను చూచి పరలోకమందున్న మీ తండ్రిని

మహిమపరచునట్లు వారియెదుట మీ వెలుగు ప్రకాశింప నియ్యుడి" (మత్తయి 5:14-16).

## అన్వయము

### బలియర్పణ అప్పుడు మరియు ఇప్పుడు (27:1-8)

దహన బలి అర్పించుటకు బలిపీఠం కట్టుటకు గాను దేవుడు మోషేకు అధ్యాయము 27లో హెచ్చరికలను ఇచ్చాడు. దేవునికి బలులు అర్పించుటకు ఆ బలిపీఠం ఉపయోగపడేది. అందుచేత, అప్పటి మరియు ఇప్పటి బలులను గూర్చి ఆలోచించుటకు ఈ వాక్యభాగము సహాయపడుతుంది.

*అప్పటి బలులు.* బలిపీఠం ఏ విధంగా ఉపయోగించబడాలో వాక్యభాగంలో చెప్పబడలేదు. మొదటి పాఠకులకు సమాచారం అవసరం లేదు; బలులు దాని మీద అర్పించవచ్చు అని వారికి తెలుసు.

ఆ బలులను గూర్చిన తదుపరి సమాచారము లేవీయకాండము పుస్తకంలో ఇవ్వబడ్డాయి. అక్కడ, బలిపీఠంపై అర్పించబడ్డ బలులకు వివిధ కారణాలు ఉంటాయి అని మనం నేర్చుకుంటాము. బలులలో, కృతజ్ఞతార్పణ మరియు స్వేచ్ఛార్పణలు మరియు మొక్కుబడుల అర్పణలతో సహా - అపరాధ పరిహారార్థబలులు, పాప పరిహారార్థ బలులు, దహన బలులు, సమాదానార్థమైన బలులు. కొన్ని అర్పణలలో (పూర్తి దహన బలి) బలిపీఠం పై జంతువు పూర్తిగా అర్పించబడేది. వేరే వాటికీ (అనగా సమాధానార్థమైన బలులకు) జంతువులో ఒక భాగం మాత్రమే అర్పించబడేది మరియు మరియొక భాగము అర్పణను తెచ్చినవారు భుజించేవారు. అర్పణలో కొంత మాంసమును యాజకులకు ఇచ్చేవారు.

కొన్ని జంతువులు కానివి అర్పించబడినను, బలిపీఠం యొక్క ప్రధానమైన కారణం ఏంటంటే పాప పరిహారార్థం కొరకు జంతువులను అర్పించుట (లేవీయ. 4:18-20 చూడండి). బలిపీఠముపై జంతువును అర్పించుటకు ముందు "కొంత రక్తమును బలిపీఠపు కొమ్ములపై చమిరి" మరియు మిగిలిన రక్తమును బలిపీఠం అడుగు భాగమున పోసేవారు (లేవీయ. 4:18). ప్రాయశ్చిత్తము యొక్క వార్షిక దినాన, బలిగా అర్పించబడిన జంతువు యొక్క రక్తమును ప్రజల పాప పరిహారార్థ నిమిత్తమై అతి పరిశుద్ధస్థలములోకి తీసుకువెళ్లవలెను (లేవీయ. 16). ఇశ్రాయేలీయులు దేవుని క్షమాపణ కొరకు ఎదురు చూచి మరియు పొందే ప్రక్రియలో దహన బలి అర్పించే బలిపీఠం ఒక ముఖ్యమైన భాగం.

*ఇప్పటి బలులు.* క్రొత్త నిబంధనలో నున్నవారికీ క్రీస్తు బలిపశువు అని క్రొత్త నిబంధన గ్రంథం బోధిస్తుంది. అదనంగా, అతి పరిశుద్ధమైన స్థలములోనికి బలిపశువు రక్తము తీసుకువెళ్లిన ప్రధాన యాజకుడు ఆయన (హెబ్రీ. 8:1; 9:11-15; ఎఫెసీ. 5:2; 1 కొరింథీ. 5:7 చూడండి). మనం క్రీస్తు కొరకు ఏమి చేస్తున్నామో అనవసరం - మనం ఆయన కొరకు చనిపోవలసిన అవసరం ఉన్ననూ సరే - ఏ విధము చేతనైనను మన

బలులు లేదా మన బహుమతులు మన పాపములకు పరిహారార్థం కలుగజేయలేవు. కేవలం క్రీస్తు రక్తము మాత్రమే మన పాపములకు ప్రాయశ్చిత్తం చేస్తుంది.

మన బహుమతులు మన పాపములను కప్పనప్పటికీ, యాజకులముగా మనం "యేసు క్రీస్తు ద్వారా దేవునికి అనుకూలములగు ఆత్మసంబంధమైన బలులనర్పించాలి" (1 పేతురు. 2:5). మనం దేవునికి అర్పించేది ఏదైనా సరే; అది అర్పణ.

*యాగముగా మన శరీరములను మనం అర్పించాలి.* క్రైస్తవుడు "సజీవ యాగంగా . . ." అర్పించబడాలని చెప్పబడినప్పుడు బలిపీఠం అను పదం ఉపయోగించబడింది (రోమా. 12:1, 2). ప్రతియొక్కరూ తమ "సిలువ నెత్తుకొని" ఆయనను వెంబడించాలని యేసు చేపినప్పుడు, ప్రతి క్రైస్తవుడు మరణమును సైతం లెక్కచేయక తమను తాము అర్పించుకొనుటకు యేసు పిలచాడు (మత్తయి 16:24; ఫిలిప్పీ. 2:17 చూడండి).

*మనం స్తుతియాగమును అర్పించాలి.* హెబ్రీ 13:15 చెప్తుంది, "కాబట్టి ఆయన ద్వారా మనము దేవునికి ఎల్లప్పుడును స్తుతియాగము చేయుదము, అనగా ఆయన నామమును ఒప్పుకొనుచు, జిహ్వాఫలము అర్పించుదము." మనము పాటల ద్వారా ఆయనను స్తుతించాలి, "ఏకభావము గలవారమై ఉండాలి . . . తద్వారా (మనము) యేకగ్రీవముగా ప్రభువైన యేసుక్రీస్తు తండ్రియగు దేవుని మహిమపరచగలము" (రోమా. 15:5, 6). బలిపీఠముపై అర్పించుటకు మనం జంతువులను తీసుకురాము, బదులుగా, సభలో (సమావేశం) పాడుటకు కలసి కూర్చునప్పుడు దేవుని పరలోక బలిపీఠము యెదుట స్తుతి యాగమును ఉంచుతాము.

*మంచి పనులను మనం అర్పించాలి.* హెబ్రీయులకు 13:16 చెప్తుంది, "ఉపకారమును ధర్మమును చేయ మరచిపోకుడి, అట్టి యాగములు దేవునికిష్టమైనవి." ఇతరులకు మేలు చేయుట మరియు మనకున్నది ఇతరులతో పంచుకొనుట అనేది దేవునికి మనం చేస్తున్న యాగంగా పరిగణించబడింది. ఇతరులకు ప్రేమ చూపుట వలన, దేవునికి మన ప్రేమను వెల్లడిచేస్తున్నాము.

*మనం ధనమును అర్పించాలి.* వారు (ఫిలిప్పీ పట్టణవాసులు) ఎపఫ్రొదితు వలన పంపిన బహుమానముల పౌలు అందుకొన్నట్లు ఫిలిప్పీయులకు ఉత్తరమును వ్రాసాడు. "అవి మనోహరమైన సువాసనయు, దేవునికి ప్రీతికరమును ఇష్టమునైన యాగమునై యున్నవి" అని ఆయన చెప్పాడు (ఫిలిప్పీ. 4:18). సంఘము కొరకు లేదా పరిచర్య కొరకు డబ్బు బహుమానముగా ఇవ్వడం, ఒక విధంగా సంఘానికి మరియు పరిచర్యకు బహుమానంగా ఉన్ననూ - అది దేవునికి అర్పణగా లేదా దేవునికి బలి అర్పణగా కూడా ఉంటుంది.

*మనం రక్షించబడిన ఆత్మలను దేవునికి అర్పించాలి.* "అన్యజనుల నిముత్తము యేసుక్రీస్తు పరిచారకుడగుటకు" ఒక అధికారమును పొందుకొని "ఇది హేతువు చేసికొని సంక్షేపముగా అన్యులకు వ్రాసాడు" (రోమా. 15:16). ఈ చిత్రం పౌలును ఒక యాజకు ధర్మము జరిగించు యాజకునిగా చూపిస్తుంది. పౌలు ఏమి అర్పిస్తున్నాడు? అన్యులను, ఆయన సువార్తను ప్రకటింపగా రక్షించబడిన ప్రజలను. అదే విధంగా, మనం ఇతరులకు ప్రకటించి మరియు వారిని రక్షణలోకి నడిపించినప్పుడు, దేవునికి మనం అర్పించు అర్పణలుగా వారు ఉంటారు.

మనం మన పాపముల కొరకు మన సొంత రక్తమును ఇవ్వలేము. మన పాపములను తీసివేయడానికి క్రీస్తు ఏకైక బలిని అర్పించాడు. మనం క్రీస్తు రక్తము ద్వారా రక్షించబడ్డాము గనుక మనం ఆయనకు అర్పణలను అర్పించాలి. మనం చేయాల్సిన అర్పణలను మన చేస్తున్నామా, లేక ఆయన కోరిన దానికంటే లేదా పొందవలసిన దానికంటే తక్కువగా ఇస్తున్నామా?

## క్రైస్తవుని అర్పణ (27:1-8)

నేడు దేవుడు తన బిడ్డలనుండి జంతువును అర్పణగా కోరుకొనుటలేదు, గాని ఆయన అర్పణను కోరుకుంటున్నాడు. మన యొద్దనుండి ఆయన ప్రథమంగా కోరుకొనే బహుమతి ఏంటంటే మన జీవితం (రోమా. 12:1). "బలిని తెచ్చి నాకొరకు బలిపీఠంపై ఉంచండి" అని ఆయన చెప్పలేదు. బదులుగా, "బలిపీఠం యొద్దకు రండి. నేను కోరుకొను అర్పణ మీరే" అని చెప్పాడు (2 కొరింథీ. 8:5; 2 తిమోతి. 4:6 చూడండి).

## క్రైస్తవుని బలిపీఠం (27:1-8)

ఇశ్రాయేలుకు తమ బలిపీఠం ఉంది. క్రైస్తవులకు బలిపీఠం ఉందా? క్రొత్త నిబంధన కాలంలో, క్రైస్తవులకు యూదులవలె బలిపీఠం లేనందున వెనుకబడిన వారుగా ఉన్నారు అని కొంతమంది చెప్తున్నారు. హెబ్రీయులకు 13:10 చెప్తుంది, "మనకొక బలిపీఠమున్నది; దాని సంబంధమైనవాటిని తినుటకు గుడారములో సేవచేయు వారికి అధికారము లేదు." క్రైస్తవుని బలిపీఠం ఏమిటి? జవాబు మారుతూ (వేరువేరుగా) ఉంటుంది, కానీ "బలిపీఠం" అనేది "బలి అర్పణ."[10] క్రైస్తవులుగా, కేవలం మనకు ప్రయోజనకరంగా ఉండే అర్పణ ఉంది - మన పాపముల కొరకు సిలువపై క్రీస్తు బలి. మోషే ధర్మశాస్త్రము యొక్క బలిపీఠం క్రీస్తు యొక్క బలిని మనకు జ్ఞాపకం చేసి మరియు మనల్ని మనం ఆయనకు అర్పించుకొనుటకు సిద్ధంగా ఉండుటకు మనల్ని పిలుస్తుంది.

## నిత్యము వెలుగుచున్న దీపము - "నా చిన్న దీపము" (27:20)

ప్రత్యక్ష గుడారములో నిరంతరం వెలుగుచుండు దీపమును ఉంచాలి. అదే విధంగా, క్రీస్తు శిష్యులు "లోకముకు వెలుగై యుండాలి" (మత్తయి 5:14). ప్రత్యక్ష గుడారములో దీపము నిత్యము వెలుగుచున్నట్లు, మన "దీపాలు" ఆరిపోకుండా మనం జాగ్రత్తగా చూచుకోవాలి. మనం ఎవరమైనా, మనం ఏమి చేసినా, అన్ని సమయములయందు మన జీవితంలో దేవుని వెలుగును ప్రజలు చూడాలి. పిల్లల పాట ఆలోచనను చక్కగా వ్యక్తపరుస్తుంది: "నా యీ చిన్న సువార్త దీపమును, నేను ప్రకాశింపజేస్తాను . . ."[11]

---

సూచనలు

[1]Umberto Cassuto, *A Commentary on the Book of Exodus*, trans. Israel Abrahams (Jerusalem: Magnes Press, 1997), 362. [2]అయితే, కీర్తనలు 118:27 అస్పష్టంగా ఉంది.

ప్రార్థనలో పైకెత్తబడిన చేతులు వలె కొమ్ములు కనిపించాయి మరియు "రక్షణ మరియు సహాయము" కొరకు ఆ ప్రార్థన దేవునికి చేయబడినదిగా సూచించబడిందనే తప చమత్కారముగా కాదని James Burton Coffman's ఆలోచన. (James Burton Coffman, *Commentary on Exodus, The Second Book of Moses* [Abilene, Tex.: ACU Press, 1985], 380-81 చూడండి.) [3]Walter C. Kaiser, Jr., "Exodus," in *The Expositor's Bible Commentary*, vol. 2, *Genesis-Numbers* (Grand Rapids, Mich.: Zondervan, 1990), 462. [4]Edward Ball, "Horns of the Altar," in *The International Standard Bible Encyclopedia*, rev. ed., ed. Geoffrey W. Bromiley (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1982), 2:758లో చిత్రమును చూడండి మరియు Ralph Gower, *The New Manners and Customs of Bible Times* (Chicago: Moody Press, 1987), 363. [5]John I. Durham, *Exodus*, Word Biblical Commentary, vol. 3 (Waco, Tex.: Word Books, 1987), 375. [6]Peter Enns, *Exodus*, in The NIV Application Commentary (Grand Rapids, Mich.: Zondervan, 2000), 520. [7]R. Alan Cole, *Exodus: An Introduction and Commentary*, Tyndale Old Testament Commentaries (Downers Grove, Ill.: Inter-Varsity Press, 1973), 197. [8]Ibid., 198. [9]Kaiser, 464. [10]Neil R. Lightfoot, *Jesus Christ Today: A Commentary on the Book of Hebrews* (Grand Rapids, Mich.: Baker Book House, 1976), 250.

[11]Traditional, "This Little Light of Mine," *Songs of Faith and Praise*, comp. and ed. Alton H. Howard (West Monroe, La.: Howard Publishing Co., 1994).